Reg. No. 1118 3157

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 30-6-43 No. 76

రాట్నాలు ధ్వంసం చేశారు

ఆసాం పోలీసువారిపై ఆరోపణ

★

గత సంవత్సరం ఆగస్టునెల అల్లరుల సందర్భంలో, చాలా గ్రామాలలో పోలీసువారు రాట్నాలను ధ్వంసం చేశారు. అస్సాంలో శాకాజాన్ అనుపట్టంలో అస్సాం ప్రధానమంత్రి సర్ సాదుల్లాగారి అధ్యక్షతను జరిగిన నేషనల్ వార్ ఫ్రంటు సభలో కొందరు సభ్యులు పై ఆరోపణను తెలియజేశారు.

చాలినంత సాక్ష్యంగనుక వుండేట్లయితే, పోలీసు శాఖకు అధిపతిగా, తామీ విషయమై తగిన చర్య పుచ్చుకుంటామని ప్రధానమంత్రిగారన్నారు.

సర్ సాదుల్లాగారింకనూ మాట్లాడుతూ ప్రతివారూ రాట్నంమీద నూలు వడకవలసిందనీ, నేషనల్ వార్ ఫ్రంటు వారు ప్రజలకు పత్తిని సరఫరాచేయగలరనీ, అన్నవస్త్రముల విషయంలోనూ, ఆత్మసంరక్షణ విషయంలోనూ ప్రజలు పరాధీనులుగాక, స్వతంత్రులై వుండవలసిందని ప్రబోధించారు.

రష్యా యుద్ధం:

లెనిన్గ్రాడువద్ద విమాన పోరాటములు

ఓరెలువద్ద సోవియటు విమానదాడి

[illegible]

మధ్యధరాసముద్రమున బ్రిటిషు నౌకాదళం

ఇటలీకి భయము హెచ్చుచున్నది

[illegible]

దక్షిణ ఐరోపా తెరచాటు పరిస్థితులు

దండయాత్రకు అనుకూలమెక్కడ?

గ్రీసులో మరో 'సీగ్ఫ్రిడ్' నిర్మాణం

అక్షరాజ్యాలాక్రమించివుండే ఐరోపా దేశాలపైన మిత్ర దండయాత్రకు సమయం ఆసన్నమౌతున్నది. దక్షిణ ఐరోపాలో, వివిధ దేశాల్లో దండయాత్రకు అనుకూలపరిస్థితులు ఎక్కడెక్కడ వున్నవో తెరచాటు పరిస్థితులు చూపుతూ ఈ వ్యాసంలో తెలుపబడినవి.

ఇటలీ

ఒకటొకటిగా అపజయాలు ఇటలీపై పడటం, దేశములో జీవితప్రమాణము అధఃపతనం కావటంవల్ల [illegible]

[illegible]

(2 వ పేజీ చూడుడు)

జపానును ఓడించు బాధ్యత బ్రిటనుదే

బర్మాద్వారా బ్రిటిషుసేనలు చైనాలో ప్రవేశించవచ్చును

లండన్, జూన్ 30:— డెయిలీ హెరాల్డు పత్రికా విలేఖరి యిట్లు వ్రాసెను:—"జపానుపై ఇప్పుడు దెబ్బకొట్టుకార్యక్రమ ముఖ్యముగా బ్రిటనుదే. [illegible]

[illegible]

ఐరోపాపై మిత్రవిమానాలు

ఇటలీ కేంద్రాలకు విపరీతనష్టం

[illegible]

ఫ్రెంచి దాస్యవిమోచన సంఘము

మరి యిద్దరి నియామకము

[illegible]

ద. ఆ. భారతీయులకు సమాన పౌరసత్వ హక్కులు

స్మట్సుగారికి కాంగ్రెసు హెచ్చరిక

'భారతీయాశయాల్లో భేదం లేదు' —సర్ షాఫత్ అహమద్ఖాన్.

జొహానస్‌బర్గు, జూను 29:— ద. ఆఫ్రికా కాంగ్రెసు చరిత్రలో సత్యంత ప్రాముఖ్యము వహించు సభ సోమవారం రాత్రి సమాప్తమయ్యెను. భారతీయుల క్షేమమునకు సంబంధించిన ముఖ్య శాసనములు చర్చింపబడవలసియున్నను భారతీయుల ఐకమత్యము [illegible]

[illegible]

కాంగ్రెసువారు గావించిన నిర్ణయములు

[illegible]

భారతీయుల హక్కుల పత్రము

[illegible]

ఆశయములలో భేదములు లేవు

[illegible]

> **జయప్రకాశ్ నారాయణ్**
>
> ★
>
> **నేపాళంలో అరెస్టు తప్పించుకొనెను.**
>
> 'హజారీబాగ్ సెంట్రల్ జైలునుంచి తప్పించుకొని పరారి అయిన సామ్యవాద నాయకుడు శ్రీ జయప్రకాశ నారాయణ్ నేపాళ దేశంలో కొంచెంలో అరెస్టు తప్పించుకున్నట్లు నమ్మకంగా తెలుస్తున్నది.' అని 'ఇండియన్ నేషన్' పత్రిక ప్రకటించింది.

ఇతరజాతులతో సహకారము

[illegible]

ప్రకటన

సౌంగు ఫూరు ప్రావిడెంటు ఇన్స్యూరెన్సు కార్పొరేషను లిమిటెడ్.

(స్థాపితము : 1936)

హెడ్డాఫీసు :- "ఏషియాటిక్ బిల్డింగ్సు" బెంగుళూరు సిటీ.

వ్యాపారాత్మమైన షరతులపైనను, వంతె సౌకర్యమైన కమీషను పద్ధతులపైనను ఇండియాలో అంతటా మేము ఏజెంట్లను నియమించుచున్నామని తెలియజేయుటకు సంతసించుచున్నాము. వారు నెలకు సులభంగా రు. 100/-లు సంపాదించుకొనవచ్చును. మా నవ సేవ చేయదల్చినవారికి, దేశం యొక్క ఆర్థికస్థితిని అభివృద్ధి చేయగోరువారికి యిది దివ్యమైన తరుణం. ఎందువనగా, ఈ పాలసీలు అందరికీ తగియుండును.

సింగళి వెంకట్రామరెడ్డిగారు,

డైరెక్టరు:—1. ఏషియాటిక్ గవర్న్మెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు సిటీ. 2 బొంబాయి లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి. 3. ది యూనియన్ లైఫ్ లిమిటెడ్, బొంబాయి. 4. మినర్వా మిల్సు లిమిటెడ్, బెంగుళూరు. 5. మోడరన్ మిల్సు లిమిటెడ్, బొంబాయి. 6. జాక్ సుగర్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి. 7. సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి. 8. ఈస్టర్న్ బంకర్సు (ఇండియా) లిమిటెడ్, బొంబాయి. 9. ఈస్టర్న్ బంకర్సు (బరోడా) లిమిటెడ్, బొంబాయి. 10. నరోత్తం లిమిటెడ్, బొంబాయి. 11. కో ఆపరేటివ్ డొమినియన్ బ్యాంకు లిమిటెడ్, హైదరాబాదు. (దక్కన్) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అడ్వయిజరీబోర్డునందు సభ్యుడు, దేశముఖ్, జమీందారు, బ్యాంకరు, ఆనరరీ మెజిస్ట్రేటు, హైదరాబాదు (దక్కన్) స్టేట్.

హాన్. వెంకటరామయ్యగారు,

డివిజనల్ సూపరింటెండెంటు, ఏషియాటిక్ గవర్న్మెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, బెంగుళూరు సిటీ. మానేజింగు డైరెక్టరు.

ఈ కార్పొరేషను యొక్క ముఖ్యాంశాలు

1. ఇన్సూరెన్సు చట్టం ప్రకారం మైసూరు, బ్రిటిష ప్రభుత్వాలవద్ద డిపాజిట్లు చేయబడినవి.

2. బలమైన పలుకుబడిగల డైరెక్టర్లు. 18 సం॥ముల అనుభవము గల డైరెక్టరు యొక్క నిర్వహణము.

3. ఆంటేరు లైటు చేయబడిన వ్యాపారం 7 లక్షలు మైగా కలదు. ప్రతినిధులు 400 మందికి పైచిలుకున్నారు.

4. జీవితధనం 18రెట్లు ను మించినది.

5. జీవితమంతకు, జాయింటు లైఫ్ ఎండోమెంటు, క్రింద మెడికల్ పరీక్షలేని రు. 200/- 300/- 400/- 500/-ల పాలసీలు జారీచేయబడును. రు. 25/-ల పాలసీలు కూడ కలవు.

ఇతరవివరాలకు వ్రాసి తెలిసికొనవచ్చును.

టెండరు నోటీసు

ఈ దిగువ వివరించిన పనులకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

రామవరప్పాడులోనున్న ఆంధ్రా ఫార్మ్యూటికల్ వర్క్సు లిమిటెడ్ యొక్క యిప్పటి బిల్డింగులకు జనుకపుపున రెండు పెంకుటి సాపిల్లు కట్టుట.

టెండరు ఫారాలు యీ కంపెనీ ఆఫీసునందు తీసుకొనవచ్చును. ప్లానులు, పని యొక్క స్పెసిఫికేషన్లను సంబంధించిన యితర వివరాలన్నియు ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

ప్రతి టెండరుతోను ధరావతుగా రు 25/-లు రొక్కముగను ఆఫీసు నందు చెల్లించవలెను. టెండరును అంగీకరించకపోయినవారికి ధరావతు సొమ్ము వాపసుచేయబడును.

పని ప్రారంభించే ముందు రు 250/-లు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలెను.

సెక్రటరీ,

ఆంధ్రాఫార్మ్యూటికల్ వర్క్సు లిమిటెడ్, బెజవాడ.

ఉచితము

బంగారం ప్రియంకావటంవల్ల బంగారపు ఫాన్సీ న్యూగోల్డు వర్క్సువారు, రమారేతయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూ గోల్డు ఆభరణాలను తయారుచేసే ప్రజల కోరికన యీడేర్చిరి. అందుకని ప్రతి సామాన్యునికిని వివాహాది శుభకార్యాలకు అసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు నగలు ఉచితంగా ... రు. 50 ... రు. 200 ... ప్రతిపట్టంలోను ... రు. 6 ... క్యాటలాగును ఉచితము. 4 (2.80)

FANCY NEW GOLD WORKS, Post Box 282, (A. P, M) Lahore

గంటలపంచాంగం

స్వభాను సం॥ జ్యేష్ఠ బ॥ చతుర్దశి 1943 సం॥ జూలై 1 గురువారం

సు॥ నటు వా 4-50 మృగ రా॥ 11-2 వర్జ్యం లేదు.

బ॥ అమావాస్య జూలై 2 శుక్రవారం

... ఆరు సా 6-12 ఆర్ద్ర రా 1-9 వర్జ్యం ఉ॥ 8-11 ల 9-55 క

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ బ॥ త్రయోదశి బుధవారము

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఆంధ్రవిశ్వవిద్యాలయాధికారులు తమ టెక్నాలజీ, కెమిస్ట్రీశాఖలను మదరాసునకు మార్చుటకు గావించుకొనిన నిర్ణయము గుంటూరునందు జరిగిన పురజన సభయందు తీవ్రమగు విమర్శలకు గురియైనది. ప్రపంచమునందలి అసాధారణ పరిస్థితులవలన ఆంధ్ర విశ్వవిద్యాలయము అష్టకష్టములకును లోనుగావలసివచ్చినది. ఈ దేశమునందు అనేక విశ్వవిద్యాలయములు గలవు. వానిలో కొన్ని ఈ రాష్ట్రముకంటె ప్రమాదముల కతిసమీపమగు ప్రదేశములందున్నవి, కాని అచటి విశ్వవిద్యాలయములలో దేనికి గాని ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు వలె ప్రవాసమునకు గురి గావలసినస్థితి పట్టియుండలేదు. భారతదేశమంతటికి యేమనుకొరకును ఆంధ్రవిశ్వవిద్యాలయము కాందిశీకమై ఇట్టి అవస్థల ననుభవించవలసివచ్చినది. ఇట్టి స్థితిలో ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థులకు, తమయాదరణక్రింద నిలుగు విద్యాసౌకర్యముల నొసగుట భారతదేశమందలి ప్రతి విశ్వవిద్యాలయమునకును విధ్యుక్తధర్మము. ఆంధ్రులు చెల్లించు పన్నులచే కూడ భరింపబడుచున్న చెన్నరాష్ట్రమునందలి ఇతర విశ్వవిద్యాలయములపై నీ బాధ్యత అధికముగనున్నది. దీనిని గుర్తించి, మదరాసు విద్యాలయమువారు, ఆంధ్ర విశ్వవిద్యాలయము నందలి టెక్నాలజీ, కెమిస్ట్రీశాఖల విద్యార్థులకు, తాత్కాలికముగ సౌకర్యము నొసగ నంగీకరించినందులకు, ఎంతయు అభినందనీయులనుటకు సందియము లేదు.

కాని, తమ విద్యాశాఖల నిసిధముగ వేరుచేసి ప్రాంతమున కొకటిగ పారవేయుట, ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రతిష్ఠకు భంగకరమని అంగీకరించక తప్పదు. దీనివలన విశ్వవిద్యాలయ వ్యక్తిత్వమునకు చిహ్నమగు విజ్ఞాన వాతావరణమును కల్పించుకొనుటయు, ప్రత్యేక సాంప్రదాయముల విద్యార్థుల కలవరుచుటయు గూడ దుస్సాధ్యమగును. అట్లేనో, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు, తాత్కాలికముగనైనను, ఈశాఖల వేరుచేసి ఇతరవిశ్వవిద్యాలయములయందు సౌకర్యముల నర్థింపవలసినంత అవసర మేమి వచ్చినది? తామిపుడు ప్రస్తుతమున్న గుంటూరునందట్టి సౌకర్యముల సంపాదించుట అసంభవమా? గుంటూరునందు రెండు కళాశాలలున్నవి. విశ్వవిద్యాలయమువారు కూడ గత సత్సరమీ రెండుశాఖలను గుంటూరునందే నిర్వహించిరి. అందలి కళాశాలలవారపుడేశాఖలకు సొన్న మగు సౌకర్యముల నన్నిటి నొసగిరి. అందుచే గుంటూరునందు సౌకర్యములు లేవని చెప్పుటకు వీలులేదు. గత వత్సరమున తమకు సంతృప్తి నొసగిన సౌకర్యములు మరియొక వత్సరకాలమునకు పనికి రాకపోయెనా లేక, ఆ కళాశాలలవారిపుడా సౌకర్యముల నొసగ నిరాకరించిరా? కాని అట్టి దేమియు జరిగినటుల కనుపించదు. స్థానికకళాశాలలవారు యథాపూర్వముగ సౌకర్యముల నొసగుట కంగీకరించుచునే యుండిరని పురజన సభయందలి ప్రసంగములవలన వెల్లడి యగుచున్నది. ఇక, విద్యార్థుల పరిశోధనల కవసరమగు గ్యాస్, నీరు మొదలగునవి, గుంటూరునందు లభించుట లేదను ఆరోపణకు వత్తము. ఇందు కొంతవరకు నిజముండవచ్చును. ఇవి లేనివి శాస్త్రపరిశోధనల జరుపుట అసాధ్యమను విషయమునుగూడ నెవరును కాదనరు. కాని విశ్వవిద్యాలయాధికారులు ప్రయత్నించియున్నచో, వీనిని సంపాదించుట మసాధ్యమా. గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులగు జాలయ్యగారును, పురప్రముఖులగు హనుమంతరావు గారును కూడ, ఈ లోపములను తమ చెవిని వేసియున్నచో వెంటనే సవరించి, కావలసిన సౌకర్యముల కల్పించియుండెడివారమని చెలుపుచున్నారు. ఇది నిజమగుచో, విశ్వవిద్యాలయాధికారుల చర్య చాల ఆశ్చర్యకరముగ నున్నదనియే చెప్పవలెను. గుంటూరునందీవిషయములలో తమ కన్నివిధముల సహాయము నొసర్పగల సంస్థ పురపాలక సంఘము గాదా. అచట నీ సౌకర్యములు తమకు దుర్లభమని నిర్ణయించుకొనుటకు ముందు పురపాలకసంఘమునకును, పురప్రముఖులకును తమ ఆవశ్యకతలదెలిపి, వానిని సాధించుకొనుటకు విశ్వవిద్యాలయాధికారులు ప్రయత్నించియుండ నక్కరలేదా? అటు లెందుకు చేసియుండలేదు. ఇంత ముఖ్యమగు మార్పును సెనెటు సభ్యులకు గూడ తెలియనీయకుండ నింత రహస్యముగను, ఆకస్మికముగా గావించుటకు కారణమేమి? ఈ విషయమైవిశ్వవిద్యాలయాధికారులు వెంటనే సంతృప్తికరమగు ప్రకటనను గావించి ప్రజలలో వ్యాపించుచున్న అసంతృప్తిని తొలగించుటుచితము.

ఒరిస్సాలో ఆహారపరిస్థితి

అసెంబ్లీ తీర్మానం

కటకం, జూను 29:— పైపంటకాలము వచ్చువరకు ఒరిస్సాలో ధ్యాన్యము ... బయటికి పోకుండ నిరోధించవలసిన ఆవశ్యకతను ఇండియా ప్రభుత్వమునకు ఒరిస్సా ప్రభుత్వము తెలియజేయవలెనని ఒరిస్సా అసెంబ్లీ సభ తీర్మానించెను.

ఆహారపదార్థములు ఢిల్లీలో సభ

ఢిల్లీ, జూను 29:— దేశంలో అన్ని రాష్ట్రాలలోను అన్ని సంస్థానాలలోను యిప్పుడు యేర్పడ్డ ఆహారపదార్థాలసమస్యను గురించి ఆలోచించటానికి 1943 జూలై నెల 5 వ తేదీని సోమవారంనాడు ఢిల్లీలో కౌన్సిలుహాలులో రాజప్రతినిధి కార్యసంఘంలో ఆహారశాఖ సభ్యుడైన సర్ మహమ్మదు అజీజులు హక్ గారి అధ్యక్షతకింద సభ ప్రారంభమవుతుంది. అన్ని రాష్ట్రాలనుంచీ అన్ని సంస్థానాలనుంచీ ఆయా ప్రభుత్వాల ప్రతినిధులు యీ సభకు వస్తారు. మంత్రివర్గాలున్న రాష్ట్రాలనుంచి మంత్రులున్నూ మంత్రివర్గాలు లేని రాష్ట్రాలనుంచి గవర్నరుగారి సలహాదారులున్నూ సంస్థానాలనుంచి దివానులున్నూ యీ సభకు వస్తారు.

ఆస్ట్రేలియాలో ఎన్నికలు

క్యాన్బెరా, జూను 29:— ఆస్ట్రేలియాలో ఫెడరల్ ఎన్నికలు ఆగష్టు 21 వ తేదీని జరుగునని అధికారికముగా ప్రకటించబడెను.

ప్రభుత్వ పారిశ్రామిక విధానము

హైదరీగారితో ఉత్పత్తిదార్ల చర్చలు

బొంబాయి, జూను 30:— అ. భా. ఉత్పత్తిదార్ల సంఘాధ్యక్షుడగు సర్. ఎమ్. విశ్వేశ్వరయ్యగారును, ఇతర కార్యవర్గ సభ్యులును ఇండియా ప్రభుత్వ పారిశ్రామిక, సివిల్ సప్లయి శాఖ కార్యదర్శియగు హైదరీగారిని కలిసికొని ఈ క్రింది విషయములను చర్చించిరి.

(1) యుద్ధానంతరము యేర్పడబడనున్న భారీ పరిశ్రమల విషయమై ప్రభుత్వమువారి వైఖరి; ఇట్టి పరిశ్రమలను ప్రోత్సహించుటకు ప్లానులు తయారుచేయు విషయము.

(2) ఇట్టి పరిశ్రమలకు యిప్పుడు, ఇకముందు ప్రభుత్వమువారెట్టి సహాయము చేయ సంసిద్ధులై యున్నారు.

(3) ప్రభుత్వమువారి భవిష్యత్ కార్యక్రమముతో తమ కార్యక్రమమును సమన్వయము చేయుటకు గాను, ప్రభుత్వమువారి పునర్నిర్మాణప్లాను లేవో సంఘమువారు తెలిసికొనగోరిరి.

(4) యుద్ధము ప్రారంభమయిన తరువాత దేశములో యేర్పరుపబడిన పరిశ్రమల విషయము, ఈ పరిశ్రమలు గాంచిన అభివృద్ధి విషయము సంఘమువారు తెలిసికొనగోరిరి. క్రొత్తగా స్థాపింపబడిన పరిశ్రమలను రక్షించుటకు ప్రభుత్వమువారెట్టిచర్యలు గైకొన సిద్ధముగానుండిరో ప్రకటింపవలసిన ఆవశ్యకతను సంఘమువారు స్పష్టముచేసిరి.

(5) దేశములో కలిగిన అభివృద్ధిని తెలిసికొనుటకు గాను సరియైన లెక్కలను తయారుచేయు కెంత అవసరమో సంఘమువారు స్పష్టముచేసిరి.

తరువాత జరిగిన చర్చలో పారిశ్రామికాభివృద్ధివిషయమై హైదరీగారు చాల శ్రద్ధ కనబరిచిరి. సంఘమువారు గావించిన సూచనలను ఆయన సానుభూతితో వినెను.

పిండిమరలో మంటలు

అనేక లక్షల రూపాయలు నష్టం

బొంబాయి, జూన్ 29:— నేటు బొంబాయిలో నాగపడలో ఉంకర్ రోడ్డులోవున్న ప్రిన్సు ఆఫ్ వేల్సు ఫ్లోరు మిలు అనే పేరుగల పిండిమరలో మంటలు లేచాయి. 10 ఫైరు యింజనులు వచ్చి 2 గంటలసేపు నీళ్లుచల్లిన తరువాత మంటలు చల్లారాయి. అది ఒక రెండంతస్తులమేడ. అది పూర్తిగా కాలిపోయింది. దానిలో వున్న యంత్రాలు నాశనమైనాయి. దానిలోకలిదల కొలదిగా గోధుమల బస్తాలున్నూ గోధుమ పిండి బస్తాలున్నూ వున్నాయి. అవన్నీ కూడా పూర్తిగా కాలిపోయాయి. అందువల్ల రూజమానులకు కొన్ని లక్షల రూపాయలు నష్టం కలిగింది. ఆ మంటలు ఆకాశం అంటాయి. ఆ ప్రాంతమంతా అజ్వాలలతో యెర్రబడిపోయింది. ఆ వెలుగురు కొన్ని మైళ్లదూరం వరకూ కూడా కనబడింది. ఆ వేడినిసహించలేక యిరుసుపొరుగు యిళ్లలో కాపురం వున్నవారందరున్నూ యిళ్లలోనుంచి బయటకు వచ్చేశారు. అక్కడ పెక్కు వేలమంది ప్రజలు చేరారు. వందలకొలదిగా పోలీసు కనిస్టేబులున్నూ ఆఫీసరులున్నూ వచ్చి ప్రజలను కట్టుదిట్టాలు చేశారు.

అమెరికా ప్రభుత్వాధికారులలో కలతలు

జోన్సుగారిపై వాలెస్‌గారి ఆరోపణలు

వాషింగుటను, జూన్ 29:— అమెరికా సంయుక్తరాష్ట్ర ఉపాధ్యక్షులగు వాలెస్ గారు వర్తకశాఖామాత్యులగు జెస్సీజోన్సుగారిపై కొన్ని ఆరోపణలు చేసిరి. చాలా ముఖ్యమగు సామగ్రిని కొనిఅట్టే పెట్టుకొనుటకు వారు యిచ్చు కొంకమా సీయ్యక ఆర్థిక యుద్ధసంఘము వారి పథకాలను నిష్ఫలము చేసిరని యీసంస్థల ... ప్రయత్నం జరిగిందని వాలెస్ గారు తెలిపిరి ... ఆహారము ... జనుమరముగారి విచారణ సంఘమును జెరుట సాక్ష్యమిచ్చుచు చెప్పిరి.

రూజ్వెల్టుగారి విచారము

ప్రభుత్వాధికారులు తమ విభేదాలు తమలో తాము పరిష్కరించుకొనకుండా వాటిని బహిరంగంగా ప్రచారము చేసినందుకు రూజ్వెల్టుగారు విచారము వెలిబుచ్చిరి. ... అమెరికా సంయుక్తరాష్ట్రాల ... కావలెనని ... తమ అభిప్రాయమును వెలిబుచ్చిరి.

అమెరికాలో కార్మిక విషమస్థితి

ప్రెసిడెంటు రూజువెల్టుగారి ప్రజాప్రబోధ ప్రసంగం

వాషింగుటను, జూన్ 29:— అమెరికా సంయుక్తరాష్ట్రములలోని కార్మికుల సమ్మెల విషయములో అమెరికా ప్రభుత్వముయొక్క అభిప్రాయమును అమెరికను ప్రజలకు నివేదించుటకై ఒక యుపన్యాసమును తయారుచేయుచున్నాడని యూహింపబడుచున్నది.

సమ్మెనిరోధచట్టాన్ని రద్దు చేయుటకు ప్రయత్నాలు

సమ్మెలను నిరోధించే శాసనమును రద్దు చేయవలెనని నిబంధించే చట్టము ప్రతిపాదింపబడెను. రూజువెల్టుగారు అట్టి రద్దు చట్టము కూడదని నిరాకరించినప్పటికీ జాతీయ ప్రజాప్రతినిధులసభలో జాన్ లెసింస్కీగారిచే సోమవారంనాడు ప్రతిపాదింపబడెను.

సమ్మె నిరోధచట్టము గావింపబడిన పిమ్మట క్రిస్లర్ట్రోలాండుపార్కు ఫ్యాక్టరీలలోని రాత్రిపనివాండ్లలో నూటికి 60 మంది పనిలోకి రాకుండా నిలిచిపోయిరి. ఈ ఫ్యాక్టరీలలో యుద్ధానికి కావలసిన టాంకులు, ఫిరంగులు, విమానాలు, ఇంజనులు, మోటారులారీలు తయారుచేయబడుచున్నవి.

గనుల వ్యవహారాల క్రొత్త డైరెక్టరు

అమెరికా పైత్యే కార్యనిర్వాహకవర్గములోని కారక్ ఎల్బ్రిడ్జి న్యూటనుగారు గనుల వ్యవహారాల డైరెక్టరుగా నియమింపబడిరని అమెరికా స్వదేశాంగ కార్యదర్శి యగు హెరాల్డు ఇక్సుగారు సోమవారం రాత్రి ప్రకటించిరి. న్యూటనుగారి వయస్సు 45 సంవత్సరములు.

గ్రీసులో అల్లరులు

అనేక వందలమంది అరెస్టు చేయబడిరి

లండను, జూను 30:— గత వారం అమెరికను విమానదాడులు జరిగిన తరువాత ఏథెన్సు, సలోనికా, లారిస్సావోలో అనే పట్టణాలలో గొప్ప అల్లరులు జరిగెనని అంకారా నుండి ఒక అమెరికను విమర్శకుడు చెప్పెను. అక్షసేనలు అల్లరులను అణచటానికి జెల్లి వందల కొద్ది జనులను అరెస్టుచేసిరి. అనేకులు తుపాకులతో కాల్చి వేయబడిరి.

ఆజ్ పత్రికా సంపాదకుని మీద కేసు కొట్టివేశారు

కాశీ, జూను 29:— కాశీలో ఆజ్ అనే పత్రికకు సంపాదకుడైన విద్యాభాస్కరుగారి వద్ద ఆక్షేపణీయమైనదిగా భావింపబడిన ఒక పత్రం దొరికిందని పోలీసువారు డి. ర. చట్టం 39 నిబంధన ప్రకారం వీరిమీద కేసు పెట్టారు. ఈనాడు మధ్యాహ్నం కాశీనగరంలో సిటీ మేజిస్ట్రేటు ఈ కేసును విచారణచేశారు. విద్యాభాస్కరుగారు నేరంచేసినట్లు బుజువుకాదని ఈ కేసును కొట్టివేశారు.

సురేశచంద్ర మజుందారుగారి విడుదల

కలకత్తా, జూను 29:— కలకత్తాలో హిందూస్తాను స్టాండర్డు ఆనందబజారు అనే పేర్లుగల దిన పత్రికలకు మేనేజింగు డైరెక్టరుగా వున్న సురేశచంద్ర మజుందారుగారిని కలకత్తాలో ప్రెసిడెన్సీ జెయిలులో సెక్యూరిటీ ఖైదీగా వుంచారు. 1942 ఆగష్టునెలలో డి. ర. చట్టము 129 వ నిబంధన క్రింద మజుందారుగారిని అరెస్టు చేశారు. అప్పటినుంచిన్నీ వీరు జెయిలులోనే వున్నారు. వీరిని విడుదలచేసిందని బెంగాలుగవర్నమెంటు ఇప్పుడు వుత్తరువుచేశారని తెలిసింది.

మాజీ పోలీసు సబిన్స్పెక్టరుమీద కేసు

కాశీ, జూను 29:— వెనక పోలీసు సబుయిన్స్పెక్టరుగా పని చేసిన వి. సి. బుసవారుగారు ఢిల్లీలో క్లైమాంటువద్ద ఒక యింట్లో కాపురము వున్నారు. ఈనాడు పోలీసువారు ఆ యింటినిసోదా చేశారు. కొన్ని ఆక్రమపత్రికలు ఆయింట్లో వున్నాయని పోలీసువారు బుసవారుగారిని అరెస్టుచేసి మేజిస్ట్రేటుకోర్టుకు తీసుకొనివచ్చారు. బుసవారుగారివద్ద వెయ్యిరూపాయల జామీను పుచ్చుకొని మేజిస్ట్రేటు ఆయనను విడుదలచేశారు.

నష్టపరిహారం జుర్మానా

బొంబాయి, జూన్ 29:— బొంబాయిరాష్ట్రంలో కనరాజిల్లాలో కర్కీ గ్రామంమీదను సామూహిక జుల్మానా చట్టం క్రింద బొంబాయి గవర్నరు 5000 రూపాయలు నష్టపరిహారం జుర్మానా వేశారు.

గ్రీసులో 'సీగ్‌ఫ్రీడ్ లైను'

(1-వ పేజీ తరువాయి)

ఆల్బేనియా

అక్కడ చాలా అల్లరులు జరుగుతూ ఉంటాయి. ఐరోపాలో చాలా చిన్న ప్రభుత్వాల్లో ఇదొకటి. 15 వ శతాబ్దంనుంచీ కూడా ఆల్బేనియను స్వతంత్ర సమరం సాగిస్తూనే ఉన్నారు. స్కందర్‌బెగ్ అనే వీరుడు తమ దేశాన్ని తిరిగి తమవశం చేసుకోవటానికి 25 ఏండ్లు వాండ్లబర్గ పోరాటం సాగించాడు. ఇక్కడుండే వివిధ మతాలు కలియకపోవటంవల్ల ఇటలీకి ఎర అయిపోయింది. అయితే ప్రతిసెలాకూడా ఇటలీ సామ్రాజ్య రక్షణకోసం ధైర్యంగా ప్రాణాలు కోల్పోయిన వీరులని కొందరు "బ్లాక్ షర్టు"లను గూర్చి ఇటలీ పత్రికలు ప్రతినెలా వార్తలు ప్రచురిస్తూనే ఉంటవి. డురాజో, వలోనా ఈ రెండు ముఖ్య రేవులు. సాసెనోదీవి వలోనాకు దగ్గర. ఏడ్రియాటిక్ సముద్రాని కిది జిబ్రాల్టరువంటిదని ఇటాలియనులు అంటారు. గ్రీసుదేశంపై జరిగిన దండయాత్రలో బ్రిటిషు యుద్ధనావలు దీనిపై గుండ్లు విసరినవి.

యుగోస్లేవియా :

యుగోస్లేవియా పై జర్మనీదాడి జరిగినాటినుంచీ కూడా ఈదేశం అక్షరాజ్యాల పక్కలో బల్లెంలాగ ఉండింది. జర్మను వ్యతిరేకవర్గాలు అరణ్యాల్లోనూ, పర్వతాల్లోనూ సంచరించటంవల్ల వీళ్లను ఒక్కసారి అణచటం జర్మనులవల్ల అయ్యేదికాదు. బాస్నియా, క్రోషియా, డాల్మేషియా, బృహత్ సెర్బియా, ఐమిహాలో విచ్ జాతీయవర్గాలు గాని, పార్టిజన్ యోధులు గాని కేంద్రస్థానము వీళ్లను రష్యనుకైనికయంత్రపనీలకు రాకపోకలు సాగుతూనే ఉంటాయి. ఈ రెండుకక్షులు వేరవటానికి వారివారి భిన్నాదర్శాలే కారణం. బాల్కనురాజ్యాల్లో గనుక మిత్రసేనలు ఏకమైతే ఈ రెండుకక్షులు ఏకం అయితే కావచ్చు. యాంటె పెవలిచ్ అధ్వర్యాన ఉన్న క్రోట్ అతి జాతీయవాదులే జర్మను ఇటాలియన్లకు అండగా ఉండేది.

గ్రీస్ :

అక్షరాజ్యాలబారినుండి రక్షించి మిత్రరాజ్యాలు యెప్పుడొచ్చి ఉద్ధరిస్తారా అని గ్రీకులు కాచుక్కూచున్నారట. అక్షరాజ్యాలచే పోషించబడి ఉంచబడిన ఉద్యోగులు కొందరు తప్ప గ్రీకులు అక్షరాజ్యాలకు సహాయం చెయ్యరు. వాళ్లకు పరంపరలుగా వస్తున్న అపజయాలు చూస్తే మిత్రరాజ్యాలతో యెప్పుడు సంధిచేసుకుందామా అని వాళ్లు ఆత్రపడుతున్నారు.

గ్రీసు ఉత్తరతీరాన బలవంతంగా పనిచేయించి జర్మనులు చాలా బలపరుస్తున్నారు. సీగ్‌ఫ్రీడ్ లైనువంటిదిపనలో నిశాఆలెగ్జాండ్రోపొలిస్‌లమధ్య నిర్మిస్తున్నారు. మార్షల్ ఫాన్ లిస్టు ఆజ్ఞాయిష్ క్రింద సలోనికాను పెద్దదుర్గంగా మారుస్తున్నారు. గత యుద్ధంలో మిత్రసేనలు దిగినదిచటనే. తమదేశంపై దండెత్తిన వారంచే గ్రీసులు చాలాసార్లు అదను దొరికినప్పుడల్లా క్వొహార్నే కనబడచారు. బల్గేరియా జర్మన్ డివిజనుల బాల్కన్ సీగ్‌ఫ్రీడులైనును రక్షించవచ్చును.

గ్రీసులోని వర్దా లోయనుండా బాల్కన్లలో నుండి వియన్నాకుపోవచ్చు. మధ్యధరాలో నావా బలాధిపత్యం ఉంటే గ్రీసు విజయం ఖాయం. ఇప్పుడు మిత్రరాజ్యాలకు రెండు బలాలు సమధికంగానే ఉన్నాయ్. అక్షరాజ్యాల విమానబలం తగినంత లేమిచే మిత్రసేనల ఉపసంహారణ అనివార్యమైంది. 1943 లో గ్రాసు మనపైపున నున్నది. క్రీట్, రెండు గానె... ముఖ్యద్వీపములు. గ్రీసు రోడ్లు క్రీటులో వేయ్యబడినవి. రెండువాక విమానాశ్రయం బాల్కన్లలో బలమైంది.

బల్గేరియా

అక్షగ్రహాలపై దండయాత్ర తవ్వే బల్గేరియా అంతిమసంధిగా లొంగదు. 18-20 డివిజన్లు ఇక్కడ మంచి తర్ఫీదుపొందినవి ఉన్నయ్. ఇవి చాలా పట్టుదలతో పోరాడతలేవు. ఉత్తరగ్రీసునిని ప్రస్తుతం రక్షిస్తున్నాయ్. దక్షిణ యుగోస్లేవియానుంచి ఆల్బేనియా పరిహరుడవరకూ, ఉత్తరాన స్కోప్లేవరకూ ఈ సేనలు విస్తరించియున్నవి. బల్గేరియాదళాలు, జర్మనుల అండతో గ్రీసు ఉత్తరభాగంలో జరిపే దండయాత్రను శత్రువులు నిరోధించవలసివచ్చారు. బల్గేరియాలో పరిస్థితులు అసంతృప్తికరంగా నున్నవని జర్మను అధికార్లు అనుకుంటున్నారు. ఈ దేశములో రష్యాపై దాడికి వీటిని ఉపయోగించుకుందామనుకున్నారు. అక్కడ మేసిడానియన్ పార్టీ వారు బల్గేరియా విస్తరణకోసం చూస్తున్నారు.

బల్గేరియాలో నిరంకుశ సైనిక పరిపాలన బోరిస్‌రాజు అధ్వర్యాన సాగుతోంది. ఈయన అచటరాజకీయాల్లో చాలా ప్రధాన పాత్రధారి. సైన్యం రెండువిధాలుగా ఉంది. ఒకప్పుడు సర్వాధికారం చెలాయించిన మిలిటరీ లీగ్ మిత్రరాజ్యాల సాత్తు కోరుతోంది. రైతులు సంప్రదాయ ఐక్యతవల్ల రష్యాపై పుక్షు మొగ్గియున్నారు. క్రింది సైనికాధికారవర్గాల్లోనూ, కార్మికులలోనూ, కమ్యూనిజం వ్యాపించింది. ప్రతీకశీలురైన అగ్రేరియన్ పార్టీ బహిరంగంగా మిత్రరాజ్యాలకు సుముఖియే

బెజవాడ నగర ప్రాముఖ్యము

మునిసిపలు స్వాగతానికి శ్రీ రామమూర్తిగారి ప్రత్యుత్తరము

బెజవాడ, జూన్ 30:— గవర్నరుగారి అడ్వైజరు శ్రీ యస్. వి. రామమూర్తిగారు నేటిదినం ఉదయం మదరాసునుండి బెజవాడ వచ్చిరి.

మునిసిపలు సంఘంవారు స్వాగతపత్రము సమర్పించిరి. ఈ స్వాగతమునకు ప్రత్యుత్తరమిచ్చుచు శ్రీ రామమూర్తిగారిట్లు చెప్పిరి:—

బెజవాడనగరం ఆంధ్రదేశానికి కేంద్రనగరము. ఈ నగరప్రాముఖ్యాన్ని నేను గ్రహించుచున్నాను. కాని నగరం శీతోష్ణస్థితిమాత్రము నేను మెచ్చుకొనజాలను.

బెజవాడ తాడేపల్లిగూడెం గుడివాడ మదరాసు రాష్ట్రంలో వరిధాన్యం పంటకు కేంద్రాలుగ వున్నాయి. కావున ఇతరజిల్లాలలో ధాన్యంలేక బాధపడుచున్న ప్రజలకు నిలవధాన్యాన్ని సరసమగు ధరలకు సప్లయి చేయుట మీ బాధ్యతయై యున్నది.

కృష్ణా గోదావరి జిల్లాల మురుగునీటి కాలవల సమస్య విషయమై ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు. గోదావరి జిల్లాలలో ఎర్రకాలువ, తంబికరు వెల్లువలు, కృష్ణాలో కొల్లేరు వెల్లువలు అరికట్టి ఎక్కువభూమిని పంటకు యోగ్యముగు విధమున చేయవలయునని ప్రభుత్వంవారి ఉద్దేశము. ధాన్యం ఉత్పత్తిని కనీసం ఎకరానికి ఒక బస్తాచొప్పున అధికము చేయవలయునని కూడ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

బెజవాడ మునిసిపాలిటీ అభివృద్ధికై తాను యథాశక్తి తోడ్పడగలనని రామమూర్తిగారు వాగ్దాన మొసగిరి.

శ్రీ రామమూర్తిగారు నాటి సాయంకాలము కప్పూరుగారితో ఫలహారము చేసి మచిలీపట్నంకు బయలుదేరిపోయిరి.

రాత్రి మరల బెజవాడకు తిరిగివచ్చి విశాఖపట్నం వెళ్లెదరు. (ప్రత్యేక విలేఖరి)

వేలం నోటీసులు

విజయనగరం ఎస్టేటు జామితాగా

యీ దిగువ నోటీసు కాబడిన గ్రామములలోని బంజర్లలోని సాగుహక్కు 9-7-43 తేదీని విజయనగరం కోటలోనున్నూ, తేదీని తాతాపండుల పాకగ్రామం సర్వే 121 Etc యు॥ 15-99 తేదిని మక్కాంలో 3-7-43 తేదీని రణస్థలంచాకా కొత్తకోట్ల గ్రామం సర్వే 219 etc సుమారు యు॥ 47-00 ఎ రణస్థలం మక్కాంలో 6-7-43 తేదీనిన్నీ నజరానాకు బహిరంగంగా వేలం వేయబడును.

జామితాగా

			యకరం..
1	మరుపాడ	...	4-747
2	అన్నంరాజుపేట	...	38-83
3	తాండ్రంగి	...	12-73
4	ధర్మవరం	...	20-02
5	తెన్నుబొడ్డవార	...	10-50

కొండలను భోగట్టాను ఎస్టేటు కలెక్టరు వారికిగాని సదరు తాకా ఆమీనుగార్లకు గాని వ్రాయవలెను.

(సం) కె. ఎస్. అనంతరామన్, ఐ. సి. ఎస్. ఎస్టేటు కలెక్టరు.

వేలం తేది 1-8-43

బెజవాడ డిస్ట్రిక్టు మునసబుకోర్టు ఫైలు O. S. 512/38 నెంబరు.

ఈ దావాలో రిసీవరునియయిన నావల్ల దావా ఆస్తిని అనగా బెజవాడ తాలూకా, కొండపల్లి గ్రామములో వున్న సుమారు 2525 చ. గ. స్థలమున్ను, ఇందులో వున్న బిల్డింగు, అందులోని రైసు అండు ఆయిలు ఫ్యాక్టరీయొక్క (1) 12 H. P. మార్షల్సు డబుల్ సిలెండరు పోర్టబుల్ స్టీం ఇంజను (2) మార్షల్సు 11 H. P. లోకోమైపు బాయిలరు (3) క్రాస్లీమైపు 31/32 క్రొల్లు స్టార్టింగ ఆయిల్ ఇంజను, (4) కర్నాటి డికార్టికేటరు (5) బీటర్సు మైపు పాంగ్లు కెకార్టికేటరులో సహా ఇతర accessories యున్ను, ఫ్యాక్టరీకి సంబంధించిన కన్నెరమన్ను 1-8-43 తేదీని పుదయము 10 ము॥ కాయంకాలము 5 గం॥ వరకు ఫ్యాక్టరీ ఆవరణలో బహిరంగముగా ఏలం వేయబడును. కొండపల్లి (N.S.Rly.) మీద రైల్వేస్టేషను అయివున్నది. బెజవాడ నుండి 12 మైళ్లు.

మరా:—వివరములు అన్నియు, స్వయముగాగాని, Correspondence ద్వారాగాని, నాపల్ల పొందగలరు.

బెజవాడ, అబ్దుల్ హకీం, B.Com ,B.L.
26-6-43. రిసీవరు, ఇస్లాంపేట.